DD9 వార్త

తెలుగు దినపత్రిక

ఆదివారం 19-04-2026


# అక్రమ డబ్బాల తొలగింపులో
# కదిలిన యంత్రాంగం

- వివక్షపై ఇంకా ప్రశ్నలు
- మిగతావాటిని కూడా తొలగించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలంటున్న మణికొండ ప్రజానీకం

4





# జార్ఖండ్ అడవుల్లో
# ఎన్‌కౌంటర్...

## మిసిన్ బెస్రా తప్పించుకున్నాడు!

ఛత్తీస్‌గఢ్-జార్ఖండ్ సరిహద్దు అడవుల్లో భీకర ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. జార్ఖండ్ రాష్ట్రంలోని పశ్చిమ సింగ్‌భూమ్ జిల్లాలోని అడవుల్లో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య హోరాహోరీగా కాల్పులు జరిగాయి. విశ్వసనీయ సమాచారం మేరకు, జార్ఖండ్-ఒడిశా ఇన్‌చార్జ్‌గా ఉన్న మావోయిస్టు అగ్రనేత మిసిన్ బెస్రా భారీ దళాలతో అక్కడ మకాం వేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలో గ్రేహౌండ్స్, బీఆర్‌జీ, కోబ్రా దళాలు సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టాయి. పోలీసులు లొంగిపోవాలని హెచ్చరించినప్పటికీ మావోయిస్టులు కాల్పులకు దిగడంతో ఇరువర్గాల మధ్య తీవ్రంగా తుపాకీ కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టు అగ్రనేతలు మృతి చెందినట్లు సమాచారం.

7



మేడారంలో గాయపడిన బాలుడికి

# సీతక్క తోడ్పాటు



- పూజారి కుటుంబానికి చేయూత
- దేవాదాయ శాఖలో ఉద్యోగం
- కలెక్టర్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేత

9

**ఏటూర్ నాగారం క్రైమ్, ఏప్రిల్ 18,(డిడి9 వార్త)**

ములుగు జిల్లా మేడారం ప్రాంతంలో పూజారి కుటుంబానికి జరిగిన విషాద ఘటనపై మంత్రి సీతక్క స్పందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఇటీవల గద్దెల వద్ద ఆడుకుంటున్న సమయంలో పూజారి రమేష్ కుమారుడు ప్రమాదవశాత్తూ రాయి కాలువలో పడిపోవడంతో తీవ్రంగా గాయపడి నడవలేని స్థితికి చేరాడు. ఈ ఘటనతో కుటుంబం తీవ్ర దుఃఖంలో మునిగిపోయింది.ఈ విషయం తెలిసిన వెంటనే సీతక్క హన్మకొండలోని ఆస్పత్రికి వెళ్లి బాలుడిని పరామర్శించారు.

# 'భద్రాచలం బిడ్డ'కు జాతీయ ఖ్యాతి

- సుప్రీంకోర్టు, హైకోర్టుల ప్రశంసలు అందుకున్న జడ్జి నాగేశ్వరరావు
- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రేణుక యేరా చేతుల మీదుగా ఘన సన్మానం



7

# లవ్ జిహాద్ అరికట్టాలి




6

- మహిళలపై వేధింపులకు కఠిన చర్యలు తీసుకోవాలి
- కట్టడి చేయకపోతే ఆందోళనలకు దిగుతాం
- విహెచ్‌పీ,బజరంగ్ దళ్ హెచ్చరిక

# ములుగు జిల్లా ప్రజలకు పిలుపు – "చలో ఇందిరా పార్క్" కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**డీ డీ 9 వార్త, ములుగు :**

ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట వేయాలని, అలాగే రైట్ టు ఎడ్యుకేషన్ చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 26వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద "చలో ఇందిరా పార్క్" పేరుతో భారీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బీసీ జేఏసీ ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తోటకూరి శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ప్రస్తుతం ప్రైవేట్ విద్యా సంస్థలు అధిక ఫీజులు వసూలు చేయడం వల్ల తల్లిదండ్రులపై తీవ్రమైన ఆర్థిక భారం పడుతోందని, చాలా కుటుంబాలు అప్పులు చేసి పిల్లలకు విద్య అందించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆందోళన



వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే చట్టం ప్రకారం ప్రతి విద్యార్థికి సమాన విద్యా అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం ఏ రాజకీయ పార్టీకి సంబంధించినది కాదని, పూర్తిగా ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్నదని ఆయన స్పష్టం చేశారు. అందువల్ల రాజకీయాలకు అతీతంగా ములుగు జిల్లా ప్రజలు, విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు, ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. విద్యను వ్యాపారంగా మార్చే విధానాలను అరికట్టాలని, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా నాణ్యమైన విద్య అందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి మండల మదన సమితి అధ్యక్షులు గోల్కొండ రాజు, మెరుగు రాజు , ఎండి పాషా, నాయకుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తేది: ఏప్రిల్ 26
సమయం: ఉదయం 10:00 గంటలకు
వేదిక: ఇందిరా పార్క్, హైదరాబాద్ ప్రతి ఒక్కరూ హాజరై విద్యార్థుల భవిష్యత్తు కోసం గొంతెత్తి ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# జనాభా గణన పారదర్శకంగా చేపట్టాలి

- **వెంకటాపూర్ తాసిల్దార్ గిరిబాబు**

**డీ డీ 9 వార్త, ములుగు :**

జనాభా లెక్కలు పారదర్శకంగా చేపట్టాలని వెంకటాపూర్ తాసిల్దార్ గిరిబాబు కోరారు. సూపర్వైజర్లకు, ఎన్యుమరేటర్లకు వెంకటాపూర్ మండల కేంద్రంలో శనివారం మూడు రోజుల శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తాసిల్దార్ మాట్లాడుతూ జనాభా లెక్కలు దేశవ్యాప్తంగా జరిగే ప్రక్రియని తెలిపారు. ఎన్యుమరేటర్లకు కేటాయించిన బ్లాకులలో మొదట ఇండ్ల గణనా, ఇండ్ల లేఅవుట్ తయారు చేసి సమర్పించాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మొట్టమొదటిసారి జరిగే జనాభా లెక్కల ని, అలాగే డిజిటల్ ప్రక్రియ ద్వారా చేపట్టే జన గణ అని ఆయన తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు ఫీల్డ్ ట్రైనర్స్ జనగాం బాబురావు, ఓదెలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రభాకర్, ఏఎస్ఓ నాగరాజు, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు. కాగా శిక్షణ తరగతులు సక్రమంగా జరుగుతున్నాయా లేదా అని ములుగు అడిషనల్ కలెక్టర్ సంపత్ రా వు పరిశీలించారు.






# రక్త దానం చేద్దాం ప్రాణాలను కాపాడుదాం

- **రక్తదాతల సేవ స్ఫూర్తి అభినందనీయం**
- **జిల్లా కలెక్టర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ దివాకర టిఎస్**

**డి డి 9 వార్త ములుగు టౌన్**

ములుగు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ టిజిఒ అసోసియేషన్ టీఎన్జీవో యూనియన్ సంయుక్త ఆధ్వర్యంలో ములుగు గట్టమ్మ దేవాలయ సమీపంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సందర్శించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మనం ఇచ్చే ప్రతి రక్తపు బొట్టు ఒక నిండు ప్రాణాన్ని నిలబెడుతుందని, రక్తదానం అనేది కేవలం ఒక కార్యక్రమంగా చూడకూడదని, అది ఒక గొప్ప సామాజిక సంస్కృతిగా మారాలని ఉద్ఘాటించారు. జీవితాలను కాపాడే మహత్తర సేవలో భాగంగా ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రక్తం అందుబాటులో ఉండడం అత్యవసర చికిత్స లలో ఎంతో కీలకమని, ముఖ్యంగా ప్రమాదాలు, శస్త్రచికిత్సలు అత్యవసర వైద్య సేవల సమయంలో రక్తదానం ప్రాణదాతగా నిలుస్తుందని అన్నారు జిల్లాలోని ప్రజలు ఉద్యోగులు ఉపాధ్యాయులు యువత పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదానం చేశారు రక్తదానం చేసిన వారికి కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావులు రక్తదానం చేసి ఉద్యోగులకు దాతలకు స్ఫూర్తిగా నిలిచారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, డి ఆర్ డి ఓ చంద్రశేఖర్, అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస్, ఉద్యోగ సంఘ ప్రతినిధులు, యువత వైద్య బృందం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# మహిళా బిల్లుకు వ్యతిరేక నాయకుల దిష్టి బొమ్మ దహనం

**డిడి9వార్త / రామగుండం ఏప్రిల్ 19:**

మహిళా బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసిన

రాజకీయ దురంధరుల వ్యవస్థకు నిరసనగా శనివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా హక్కులు మరియు సాధికారతకు నిరుద్ధంగా కాంగ్రెస్ నాయకులు వివరిస్తున్నారు అని తీవ్రంగా విమర్శించారు. దిష్టిబొమ్మ దహనం చేయడానికి ప్రయత్నించిన సమయంలో పోలీసులు జోక్యం చేసుకొని కార్యక్రమాన్ని అడ్డుకోవడంలో కొంత ఉధృత నెలకొంది పోలీసుల చర్య పై నిరసనకారుల ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రజాస్వామ్య హక్కులను అణిచివేస్తున్నారని ఆరోపించారు. అనంతరం దిష్టిబొమ్మలను దాహనం చేయడాన్ని అడ్డుకోవడంతో రాహుల్ గాంధీ చిత్రపటాన్ని కాల్చివేసి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బల్మూరి వనిత సీనియర్ నాయకులు, సులువ లక్ష్మీనరసయ్య, పద్మ, చిలుక భారతి, మరియు మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, మెరుగు నరేష్ గౌడ్, బోడకుంటి సుభాష్, పూరగొండి అపర్ణ, వెల్తురు సరిత, రాజయ్య, అందే రాజ్ కుమార్ చారి, అంకరి భరత్, జనగామ శివరాం, సునీల్, ఇరిగాల శివకుమార్, బియ్యాల మహేందర్, మాట ప్రభాకర్, తో పాటుగా రాజేశ్వరి, సుప్రియ, ఈశ్వరి, సుమలత. తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ల రద్దు వరకు పోరాటం కొనసాగాలి



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 18 డిడి 9 వార్త**

నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు కార్మిక వర్గం నిరంతర పోరాటాలు నిర్వహించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. చంద్రయ్య పిలుపునిచ్చారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం(మేడే)ను విజయవంతంగా నిర్వహిస్తూ కార్మిక హక్కుల కోసం ఉద్యమాన్ని మరింత బలపరచాలని ఆయన అన్నారు. శంషాబాద్ పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో కే. రామస్వామి అధ్యక్షతన జరిగిన రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సమావేశంలో చంద్రయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల హక్కులను దెబ్బతీస్తున్నాయని విమర్శించారు. జిల్లాలో లక్షలాది మంది కార్మికులు ఉన్న నేపథ్యంలో వారి సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ పోరాటాలు కొనసాగిస్తుందని తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ. అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల్లో ఉద్యోగ భద్రత తగ్గిపోవడం, కాంట్రాక్టర్ల ఆధిపత్యం పెరగడం వల్ల కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మేడేను లేబర్ కోడ్ల రద్దు కోసం పోరాట దినంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కే.రామస్వామి, ఉప ప్రధాన కార్యదర్శి దత్తు నాయక్, జిల్లా కార్యదర్శులు ఎస్.మల్లేష్, వనంపల్లి జైపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు టి. నరసింహారెడ్డి, కార్యవర్గ సభ్యులు నర్రాగిరి సక్రు నాయక్, కే.రాజు, బాబురావు, కాజా పాషా, శంషాబాద్ మండల ఉపాధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.



# రామప్పలో ఫోటో ఎగ్జిబిషన్

**డీ డీ 9 వార్త, ములుగు :**

కేంద్రపురావస్తు శాఖ ఆధ్వర్యంలో రామప్పలో ఫోటో ఎగ్జిబిషన్ ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామప్ప దేవాలయంలో కేంద్ర పురావస్తు శాఖ ఆధ్వర్యంలో ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసిల్దార్ గిరిబాబు హాజరై ఫోటో ఎగ్జిబిషన్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పురావస్తు అధికారులు, మాట్లాడుతూ భారతదేశంలో మూడు వేలకు పైగా కేంద్ర పురావస్తు శాఖ ఆధ్వర్యంలో వారసత్వ కట్టడాలను పరిరక్షిస్తున్నామని ఇందులో 43 యునోస్కో గుర్తించిన ప్రపంచ వారసత్వ కట్టడాలు ఉన్నాయని ఆ ప్రపంచ వారసత్వ కట్టడాల ఫోటో ఎగ్జిబిషన్ను రామప్పలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వారసత్వ కట్టడాలను సంరక్షించడంలో ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఆర్కియాలజిస్ట్ సాయి కృష్ణ సీనియర్ సిఏ అజిత్, ఆర్ ఐ లు రమేష్ సుధాకర్, సీనియర్ అసిస్టెంట్ రాజు, కేంద్ర పురావస్తు, గార్డెన్, దేవాదాయ శాఖల సిబ్బంది, టూరిస్ట్ పోలీస్ లు, టూరిజం గైడ్స్ పాల్గొన్నారు.



# మహిళ కాంగ్రెస్ సన్నాహక సమావేశం – పార్టీ బలోపేతానికి మహిళలే కీలకం

**పాలకుర్తి ఏప్రిల్ 18(డిడి 9 వార్త)**



DCC భవన్‌లో రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మహిళ కాంగ్రెస్ సన్నాహక సమావేశం శనివారం ఘనంగా నిర్వహించారు ఈ సమావేశానికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ, మహిళల భాగస్వామ్యం పార్టీ బలోపేతానికి ఎంతో కీలకమని తెలిపారు. రాబోయే కార్యక్రమాల్లో మహిళ కాంగ్రెస్ నాయకులు చురుకుగా పాల్గొని పార్టీని మరింత బలపరచాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, నగర మేయర్ గుండు సుధారాణి, హన్మకొండ జిల్లా అధ్యక్షులు మరియు చైర్మన్ ఇనుగులా వెంకట్రామి రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆయూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు సమావేశంలో మహిళ కాంగ్రెస్ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు





అక్రమ వ్యాపార డబ్బాల తొలగింపులో వివక్ష ఎందుకు?

- కొన్ని డబ్బాలనే తొలగించడంలో మర్మమేమిటో
- నెక్నాంపూర్ ఫోటిలా, ఫ్రెండ్స్ కాలనీ, లక్ష్మీనరసింహ దేవాలయం వద్ద డబ్బాలను ఎందుకు తొలగించలేదు?
- రాజకీయ వత్తిళ్లకు తలొగ్గారా అంటూ అధికారులను ప్రశ్నిస్తున్న ప్రజలు
- చట్టం అందరికీ సమానమే అంటున్న జనం
- పూర్తి స్థాయిలో డబ్బాలను తొలగించాలని డిమాండ్ చేస్తున్న ప్రజలు



# అక్రమ డబ్బాల తొలగింపులో కదిలిన యంత్రాంగం

- **వివక్షపై ఇంకా ప్రశ్నలు**
- **మిగతావాటిని కూడా తొలగించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలంటున్న**
- **మణికొండ ప్రజానీకం**

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 18 డిడి 9 వార్త**




మణికొండలో డివిజన్ లో అక్రమ వ్యాపార డబ్బాల తొలగింపులో వివక్ష ఎందుకు.? అనే శీర్షికతో డిడి 9 వార్త పత్రికలో శుక్రవారం వెలువడిన కథనం స్థానిక పరిపాలనా యంత్రాంగాన్ని కదిలించింది. మణికొండ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతంలో నార్సింగి సర్కిల్ అధికారులు గత రెండు రోజుల క్రితం ప్రత్యేక డ్రైవ్ చేపట్టి రోడ్ల పక్కన ఉన్న పలు అక్రమ డబ్బాలు, తోపుడు బండ్లను తొలగించారు. ప్రధానంగా పైప్ లైన్ రోడ్డులో, అలాగే,లక్ష్మీనరసింహ స్వామి ఆలయం వద్ద ఉన్న డబ్బాలను అధికారులు తొలగించడంతో ట్రాఫిక్‌కు కొంత ఉపశమనం కలిగింది. ఈ చర్యలపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, సమస్యను వెలుగులోకి తీసుకువచ్చిన డిడి 9 వార్తకు కృతజ్ఞతలు తెలిపారు. అయితే,మరోవైపు అదే ప్రాంతంలోని ఫ్రెండ్స్ కాలనీ, నెక్నాంపూర్ ఫ్లోటిల్లా ఎదురుగా ఉన్న డబ్బాల తొలగింపులో ఆలస్యం జరుగుతుండటంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.కొన్ని చోట్ల మాత్రమే చర్యలు తీసుకుంటూ,మరికొన్ని ప్రాంతాల్లో నిర్లక్ష్యం ప్రదర్శించడం వెనుక మర్మమేమిటో అధికారులు స్పష్టత ఇవ్వాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పూర్తి స్థాయిలో అక్రమ ఆక్రమణలపై సమగ్ర చర్యలు చేపట్టి, ఎక్కడా వివక్ష లేకుండా తొలగింపులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.





# కేసీఆర్ బయటికి వస్తే రేవంత్ రెడ్డికి వెన్నులో వణుకు – ఎర్రబెల్లి దయాకర్ రావు

**పాలకుర్తి ఏప్రిల్ 18(డిడి 9 వార్త)**

రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇతర బీఆర్ఎస్ నాయకులతో కలిసి భూపాలపల్లి జయశంకర్ జిల్లా కాళేశ్వరం ప్రాజెక్ట్‌లోని మేడిగడ్డ బ్యారేజీని సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడిగడ్డ ప్రాజెక్ట్ పర్యటన వెనుక అసలు ఉద్దేశం ఏమిటో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు కాళేశ్వరం ప్రాజెక్టుపై గతంలో అనేక ఆరోపణలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఆకస్మికంగా చూపుతున్న ఆసక్తి వెనుక రాజకీయ ప్రయోజనాలే ఉన్నాయని విమర్శించారు మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు మీటింగ్ అంటే రేవంత్ రెడ్డికి భయం వేస్తుందని గతంలోనూ కేసీఆర్ సభల సమయాల్లో డైవర్షన్ రాజకీయాలు చేశారని ఆరోపించారు. జగిత్యాల సభను దృష్టిలో పెట్టుకుని మేడిగడ్డ ప్రాజెక్ట్‌పై రివ్యూ పేరుతో దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు కాళేశ్వరం ప్రాజెక్ట్ అనేది ఒకే బ్యారేజీ కాదు, మూడు బ్యారేజీలు 15 రిజర్వాయర్లు, 19 సబ్‌స్టేషన్లు, 21 పంప్ హౌస్‌లు, 203 కి.మీ టన్నెల్లు, 1531 కి.మీ కాలువలు, 98 కి.మీ ప్రెషర్ మైన్లు, 530 మీటర్ల ఎత్తుకు నీటిని ఎత్తిపోసే భారీ వ్యవస్థతో కూడిన ప్రాజెక్ట్ అని వివరించారు. దీనిలో 141 టీఎంసీల నిల్వ సామర్థ్యం, 240 టీఎంసీల వినియోగం ఉందన్నారు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కుట్ర పన్ని కేసీఆర్‌ను రాజకీయంగా దెబ్బ తీయాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు మేడిగడ్డలో నీటిని నిల్వ చేయకుండా కిందకు పంపడంలో ఇసుక రవాణా ప్రయోజనాలే ఉన్నాయని ఆరోపించారు గతంలో కాంగ్రెస్ పాలనలో ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్ట్‌కు నీటి సమస్యలు ఉన్నాయని, అయితే కేసీఆర్ హయాంలో కాళేశ్వరం నిర్మాణంతో తెలంగాణను అన్నపూర్ణగా మార్చారని తెలిపారు మేడిగడ్డలో ఒక పిల్లర్ కుంగిన ఘటనపై రెండు రోజులపాటు ఎన్డీఎస్ఏ హడావుడి చేసిందని, మరమ్మత్తులకు ముందుకు వచ్చిన సంస్థను పట్టించుకోలేదని విమర్శించారు తెలంగాణ ప్రజలు అన్నింటిని గమనిస్తున్నారని ఎన్నికలు వస్తే బీఆర్ఎస్ జెండా ఎగురుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి తాటికొండ రాజయ్య, ప్రభుత్వ విప్ వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు పుట్ట మధు, గండ్ర వెంకటరమణ రెడ్డి, ఆరూరి రమేష్, దాసరి మనోహర్, శంకర్ నాయక్, ఎంపీ మాలోత్ కవిత, మాజీ జెడ్పీ చైర్మన్లు గండ్ర జ్యోతి లక్ష్మి, జక్కు శ్రీ హర్షిణి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు









# రక్త దానం చేద్దాం ప్రాణాలను కాపాడుదాం

- **రక్తదాతల సేవ స్ఫూర్తి అభినందనీయం.**
- **జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ దివాకర టి.ఎస్.**

**ములుగు, డిడి9 వార్త**



రక్తదానం చేయడం ద్వారా నిండు ప్రాణాలను కాపాడవచ్చని, రక్తదాతల సేవ స్ఫూర్తి ప్రశంసానియమని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు.

శనివారం ములుగు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ టి జి ఓ అసోసియేషన్, టీఎన్జీవో యూనియన్ సంయుక్త ఆధ్వర్యంలో ములుగు గట్టమ్మ దేవాలయ సమీపంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మనం ఇచ్చే ప్రతి రక్తపు బొట్టు ఒక నిండు ప్రాణాన్ని నిలబెడుతుందని, రక్తదానం అనేది కేవలం ఒక కార్యక్రమంగా చూడకూడదని, అది ఒక గొప్ప సామాజిక సంస్కృతిగా మారాలని ఉద్ఘాటించారు. జీవితాలను కాపాడే మహత్తర సేవలో భాగంగా ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రక్తం అందుబాటులో ఉండడం అత్యవసర చికిత్సలలో ఎంతో కీలకమని, ముఖ్యంగా ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, అత్యవసర వైద్య సేవల సమయంలో రక్తదానం ప్రాణదాతగా నిలుస్తుందని అన్నారు. జిల్లాలోని ప్రజలు,ఉద్యోగులు, ఉపాధ్యాయులు,యువత, పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావులు రక్తదానం చేసి ఉద్యోగులకు, దాతలకు స్ఫూర్తిగా నిలిచారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, డి ఆర్ డి ఓ చంద్రశేఖర్, అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస్, ఉద్యోగ సంఘ ప్రతినిధులు, యువత, వైద్య బృందం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో 'కాయకల్ప' బృందం తనిఖీ

- **వైద్య సేవలు, పారిశుద్ధ్యంపై ఆరా.. రికార్డుల పరిశీలన**

**భద్రాచలం, ఏప్రిల్ 18 డిడి9 వార్త**




భద్రాచలంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని శనివారం రాష్ట్రస్థాయి 'కాయకల్ప' బృందం సభ్యులు క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ ప్రమాణాలను ఈ బృందం నిశితంగా పరిశీలించింది.

**- క్షుణ్ణంగా వార్డుల తనిఖీ**

రాష్ట్ర బృందం సభ్యులు డాక్టర్ రఘు పూజారి, డాక్టర్ జోష్న, శైలజలు ఆసుపత్రిలోని అన్ని వార్డులు, అత్యవసర విభాగాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి ప్రాంగణంతో పాటు పరిసరాల పారిశుద్ధ్య స్థితిగతులను పర్యవేక్షించారు. రోగులకు అందుతున్న వైద్య సేవల నాణ్యత, సిబ్బంది పనితీరు, వార్డుల నిర్వహణ మరియు పారిశుద్ధ్య పద్ధతులపై ఆరా తీశారు.

**- వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి**

ఆసుపత్రిలో అనుసరిస్తున్న పర్యావరణ పరిరక్షణ పద్ధతులు, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ తీరును బృందం సభ్యులు పరిశీలించి వివరాలు సేకరించారు. అనంతరం నేరుగా రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న చికిత్స, ఆసుపత్రిలో కల్పిస్తున్న సౌకర్యాల పట్ల వారి సంతృప్తిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బందితో కలిసి రికార్డులను కూడా తనిఖీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ, ఆర్.ఎం.ఓ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, సంతోష్ మరియు నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# NDRF ఆధ్వర్యంలో విపత్తు నిర్వహణపై అవగాహన మరియు శిక్షణా కార్యక్రమం..

- **పాల్గొన్న మండల అధికారులు & ప్రజాప్రతినిధులు.**

**మణుగూరు.ఏప్రిల్ 18 (డి డి 9వార్త)**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన నేషనల్ డిసాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (NDRF) వారి ఆధ్వర్యంలో శనివారం నాడు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వరదలు, అగ్ని ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రాణ నష్టం జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను సిబ్బంది ప్రత్యక్షంగా ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో మణుగూరు తహసీల్దార్ అద్దంకి నరేష్, ఎంపిడిఓ పల్నాటి వెంకటేశ్వరరావు,మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ మరియు సమితిసింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్,NDRF సిబ్బంది పాల్గొన్నారు.

# హక్కుల కోసం పోరాటాలు ఆగవు..

**ఏప్రిల్ 18 డిడి9 వార్త వెంకటాపురం.**



వెంకటాపురం మండల కేంద్రంలోని తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం కార్యాలయంలో శనివారం రెండవ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. టి బి ఏ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పూనమ్ రామచందర్రావు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదివాసులకు రాజ్యాంగబద్ధంగా కల్పించిన హక్కులు, చట్టాలను అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 3 స్థానంలో కొత్త జీవో తీసుకువచ్చి ఆదివాసి నిరుద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. 1/59,1/70 చట్టాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని కోరారు. వలసలను అరికట్టాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వీరభద్రవరం, అబ్బాయి గూడెం, యాకన్న గూడెం, లక్ష్మీనగరం, గ్రామాల నుంచి వచ్చిన యువత, మహిళలు సంఘంలో చేరినట్లు తెలిపారు. ఆదివాసి హక్కుల రక్షణ కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా నాయకులు, టి.బి.ఏ.ఎస్ జిల్లా పూనేమ్ మునేశ్వరరావు, వాసం లక్ష్మయ్య, గొంది శేషగిరిరావు, జజ్జరి నారాయణమ్మ, ఇరప లక్ష్మి, పొడెం రాజేష్, తాటి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# పల్లె లక్ష్మణ్ గౌడ్ ను కలిసిన శ్రీకాంత్ గౌడ్

**డీ డీ 9 వార్త, ములుగు :**

ములుగు జిల్లా తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు గారు, రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి పలు ముఖ్య అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా జిల్లాలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు అత్యవసరమని పేర్కొంటూ, ఇది గౌడ సమాజ గౌరవానికి ప్రతీకగా నిలవాలని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా, గౌడ సమాజానికి శాశ్వత గుర్తింపుగా నిలిచే విధంగా గౌడ భవనం నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదించారు. అలాగే ఏజెన్సీ ప్రాంతాలలో నిలిచిపోయిన గౌడ సంఘాల సొసైటీల పునరుద్ధరణ చేయడం అత్యవసరమని, సమాజ అభివృద్ధికి అవి కీలకమని వివరించారు. ఇంకా, గౌడ వృత్తికి సంబంధించిన ఎక్స్ట్రాక్షన్ (తాటి చెట్ల నుండి మద్యం సేకరణ) హక్కులు సక్రమంగా అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, గౌడల జీవనోపాధికి అడ్డంకులు తొలగించాలని రాష్ట్ర అధ్యక్షులను కోరారు. ఈ అంశాలన్నింటిపై స్పందించిన రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ గౌడ్ గారు, సమాజ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలకు పూర్తి మద్దతు ఇస్తామని, విగ్రహం ఏర్పాటు, గౌడ భవనం నిర్మాణం, సొసైటీ పునరుద్ధరణ మరియు ఎక్స్ట్రాక్షన్ హక్కులపై త్వరలోనే స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు దిశగా ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

ఈ భేటీ గౌడ సమాజ హక్కులు అభివృద్ధికి అని తెలిపారు.



## వెంకటాపూర్ లో ప్రారంభమైన పెద్దమ్మతల్లి ప్రతిష్టాపన ఉత్సవాలు

**డీ డీ 9 వార్త, ములుగు :**

వెంకటాపూర్ మండలం ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఉదయం గణపతి పూజతో మొదలైన కార్యక్రమం పెద్దమ్మ తల్లి ఉత్సవ మూర్తితో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. భక్తజనులు పంచామృతాలైన పాలు,పెరుగు, తేనె, నెయ్యి, పంచదార తో తల్లికి అభిషేకం నిర్వహించారు . కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించారు. డప్పు సప్పుల్లతో, భక్తి పాటలతో కదిలి, భక్తజనులు నృత్యాలు చేస్తూ అమ్మవారి ఊరేగింపును అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నూనె నరేష్, వెంకటాపూర్ మత్స్యశాఖ చైర్మన్ అలువాల ఐలయ్య, కుల పెద్దమనుషులు మంద వీరమల్లు,ఉప సర్పంచ్ అన్నబోయిన, మాజీ సర్పంచ్ సాదయాదగిరి,చొప్పరి సారయ్య, రెడ్డి మహేందర్, రెడ్డి పరశురాం, మెట్టు సురేష్, అలువాల చిన్న ఐలయ్య, అన్నబోయిన సారంగం, దేవేందర్, మంద బిక్షపతి, సతీష్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ శాఖలో "గోస్ట్ డ్యూటీలు"... కూర్చోకుండానే సంతకాలు..!

- **స్టేషన్‌కు రాని ఎస్‌హెచ్‌ఓలు – రిజిస్టర్‌లో మాత్రం 31 రోజులు హాజరు..!**
- **సమాచారం హక్కు చట్టం మీద అవగాహన లేని అధికారులు..?**
- **సీసీ కెమెరాలు లేవని సాకులు... ఖమ్మంలోనే కూర్చుని పాలన..?**



**మణుగూరు, ఏప్రిల్ 18 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖలో సంచలన అవినీతి ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. విధులకు హాజరుకాకుండానే రిజిస్టర్‌లలో సంతకాలు చేస్తూ "గోస్ట్ డ్యూటీలు" నిర్వహిస్తున్నారని మణుగూరు గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి తీవ్రంగా ఆరోపించారు.

శనివారం మీడియాతో మాట్లాడిన ఆయన, కొత్తగూడెం, ఇల్లందు, అశ్వరావుపేట, పాల్వంచ, భద్రాచలం, మణుగూరు, పరిధిలోని ఎక్సైజ్ స్టేషన్లలో పనిచేస్తున్న ఎస్‌హెచ్‌ఓలు నెలలో ఒకసారి మాత్రమే కనిపించి, మిగతా రోజులు కనిపించకుండానే రిజిస్టర్‌లలో సంతకాలు పెడుతున్నారని ధ్వజమెత్తారు.

స్టేషన్‌కు వెళ్లిన ప్రజలకు "రైడ్‌లో ఉన్నాం" అంటూ తప్పించుకునే అధికారులు, వాస్తవానికి ఖమ్మంలోనే ఉంటూ విధులను నిర్లక్ష్యం చేస్తున్నారని కర్నే రవి మండిపడ్డారు.

ఆర్టీఐ చట్టం-2005 కింద సమాచారం కోరితే, స్టేషన్లలో సీసీ కెమెరాలు పనిచేయడం లేదని, కొన్ని చోట్ల అసలు సీసీలు లేవని చెప్పడం మరింత అనుమానాలకు దారి తీస్తోందని ఆయన పేర్కొన్నారు. అయితే, అదే సమయంలో రిజిస్టర్‌లలో మాత్రం నెలలో అన్ని రోజులు హాజరైనట్లు సంతకాలు ఉండటం అవినీతికి నిదర్శనమని విమర్శించారు.

"స్టేషన్‌లో కనిపించని అధికారులు... రికార్డుల్లో మాత్రం పూర్తి హాజరు" అంటూ కర్నే రవి తీవ్రంగా స్పందించారు. విధులు నిర్వహించే పరిధిలో ఉండాల్సిన ఎస్‌హెచ్‌ఓలు, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్, ఖమ్మం జిల్లా కమిషనర్ తక్షణమే స్పందించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖకు ఫిర్యాదు చేయడంతో పాటు హైకోర్టులో పిల్ దాఖలు చేసి ఈ అవినీతిని బహిర్గతం చేస్తానని కర్నే రవి హెచ్చరించారు.

## అశ్వారావుపేట లో ఘనంగా మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు జన్మదిన వేడుకలు....

- **అమ్మ సేవా సదన్ వృద్ధాశ్రయం లో నిర్వహించిన జలగం యువసేన చిక్కం. గోపాలకృష్ణ...**



**అశ్వరావుపేట:ఏప్రిల్ 18 (డిడి 9 వార్త)**

కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు గారి జన్మదినం సందర్భంగా అశ్వారావుపేట అమ్మ సేవా సదన్ (వృద్ధాశ్రమం) లో శనివారం జలగం యువసేన నాయకులు చిక్కం గోపాలకృష్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, ఫ్రూట్స్ పంపిణీ చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జలగం వెంకట్రావు గారితో ఫోన్లో లైవ్ లో పాల్గొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ఆయన యొక్క ఆశీర్వాదాలు తీసుకున్న యువ నాయకులు మరియు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోటగిరి మోహన్ రావు, వేముల ప్రకాష్, కొటారు చలపతిరావు, ఆరేపల్లి వెంకటేశ్వరరావు, పల్లపు శ్రీరామ్మూర్తి, ఆరేపల్లి కిరణ్ కుమార్ గౌడ్, భూక్య శ్రీను, వేముల పందు, నారాయణ, ప్రసాదు, బండి రామ కృష్ణ, నాయుడు శ్రీను, పాల్గొన్నారు.

## భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాబ్‌మేళాకు అనూహ్య స్పందన

- **55 మంది అభ్యర్థుల ఎంపిక--**
- **ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్**

**భద్రాచలం, ఏప్రిల్ 18 డిడి9 వార్త**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) వేదికగా శనివారం నిర్వహించిన జాబ్‌మేళాకు నిరుద్యోగ యువత నుండి అనూహ్య స్పందన లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్ తెలిపారు. కళాశాలలోని కెరీర్ డెవలప్మెంట్, ప్లేస్మెంట్ సెల్ మరియు కెమిస్ట్రీ విభాగం సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి.

ఉత్సాహంగా తరలివచ్చిన అభ్యర్థులు: భద్రాచలం పరిసర ప్రాంతాల నుండి సుమారు 248 మంది అభ్యర్థులు ఈ ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ప్లేస్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ రాగసుమ పర్యవేక్షణలో జరిగిన ఈ ఎంపిక ప్రక్రియలో పలు ప్రముఖ సంస్థలు పాల్గొన్నాయి. వివిధ దఫాలుగా నిర్వహించిన ఇంటర్వ్యూల అనంతరం ప్రతిభ కనబరిచిన 55 మంది అభ్యర్థులను వివిధ ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు ప్రిన్సిపాల్ ప్రకటించారు.

గ్రామీణ విద్యార్థులకు సువర్ణావకాశం: ఈ సందర్భంగా ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తూ ప్రిన్సిపాల్ మిల్టన్ కీలక సూచనలు చేశారు. "గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇలాంటి జాబ్ మేళాలు ఒక చక్కని వేదిక. ఎంపికైన వారు క్రమశిక్షణతో పనిచేసి వృత్తిలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి" అని ఆయన ఆకాంక్షించారు.



**భవిష్యత్తులో మరిన్ని డ్రైవ్‌లు:**

కోఆర్డినేటర్ డాక్టర్ రాగసుమ మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో మరిన్ని ప్రతిష్టాత్మక కంపెనీలతో కలిసి మెగా జాబ్ డ్రైవ్‌లు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. కెమిస్ట్రీ విభాగాధిపతి హిమజ ఎంపికైన అభ్యర్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, ప్లేస్మెంట్ సెల్ ప్రతినిధులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మొద్దులగూడెంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

- **రైతులకు అందుబాటులో ప్రభుత్వ కొనుగోలు సదుపాయాలు:**
- **సర్పంచ్ సుమలత**



**గోవిందరావుపేట, ఏప్రిల్ 18( డి డి 9 వార్త)**

శనివారం కరుణాంజలి మహిళా సంఘం ఆధ్వర్యంలో మొద్దులగూడెం గ్రామంలో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పస్రా సర్పంచ్ భూక్య సుమలత ఘనంగా ప్రారంభించారు. రైతులకు మద్దతుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ద్వారా ధాన్యం విక్రయాలు సులభతరం కానున్నాయి.

రైతులు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి.ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య సుమలత మాట్లాడుతూ రైతులు మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అవసరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు.

ఈ కార్యక్రమానికి ఏపీఎం సీతారాం, సీసీ చంద్రమౌళి హాజరై కొనుగోలు విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. వార్డ్ మెంబర్ సరిత, అధ్యక్షురాలు రుద్రారపు స్వర్ణలత, లక్ష్మి, సుగుణతో పాటు రైతులు శేఖర్, కొండయ్య, బిక్షమయ్య, సోమలక్ష్మి పాల్గొన్నారు. రైతులు ఈ కేంద్రం ద్వారా తమ పంటకు సరైన ధర లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## లవ్ జిహాద్ అరికట్టాలి

- **మహిళలపై వేధింపులకు కఠిన చర్యలు తీసుకోవాలి**
- **కట్టడి చేయకపోతే ఆందోళనలకు దిగుతాం**
- **విహెచ్‌పీ,బజరంగ్ దళ్ హెచ్చరిక**




**మైలార్దేవపల్లి,ఏప్రిల్ 18 డిడి 9 వార్త**

నాసిక్‌లోని టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టీసీఎస్)సంస్థలో మహిళలపై జరిగిన వేధింపుల ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ,బాధితులకు తక్షణ న్యాయం చేయాలని విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ నాయకులు డిమాండ్ చేశారు.

మైలర్‌దేవ్‌పల్లి డివిజన్‌లోని దుర్గానగర్ చౌరస్తా వద్ద నిర్వహించిన నిరసనలో పాల్గొన్న నాయకులు, మహిళలపై జరుగుతున్న వేధింపులు ఆందోళనకరమని పేర్కొన్నారు.దోషులను వెంటనే అరెస్ట్ చేసి కఠిన శిక్షలు విధించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.కార్పొరేట్ సంస్థలు, విద్యాసంస్థలు సహా మహిళలు పనిచేసే ప్రతి ప్రదేశంలో భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు.మహిళల రక్షణలో నిర్లక్ష్యం సహించబోదని హెచ్చరించారు.మహిళల భద్రతపై రాజీ పడబోమని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను విస్తరించనున్నామని తెలిపారు. లవ్ జిహాద్ అరికట్టాలను డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో విహెచ్‌పీ, బజరంగ్ దళ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇండియా కూటమి దిష్టిబొమ్మ దహనం – బీజేపీ నిరసన

**గోవిందరావుపేట, ఏప్రిల్ 18(డి డి 9 వార్త)**



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని పస్రా గ్రామంలో 163జాతీయ రహదారి పై శనివారం ఇండియా కూటమి దిష్టిబొమ్మను దహనం చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భాజపా మండల అధ్యక్షుడు మార్క సతీష్ నాయకత్వం వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లుకు ప్రతిపక్షాలు వ్యతిరేకంగా వ్యవహరించడంతో పాటు, బిల్లు ఆమోదం పొందకుండా అడ్డుకోవడానికి ప్రయత్నించాయని బీజేపీ నాయకులు ఆరోపించారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించే నారీ శక్తి వందన్ బిల్లును ప్రతిపక్షాలు రాజకీయ ప్రయోజనాల కోసం అడ్డుకున్నాయని విమర్శించారు. మహిళల అభ్యున్నతికి అడ్డంకులు సృష్టిస్తున్న ప్రతిపక్షాల వైఖరిని మహిళా సమాజం గమనిస్తోందని, రాబోయే రోజుల్లో మహిళలే సరైన తీర్పు ఇస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు టి. దేవేందర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జాడి వెంకట్, జిల్లా ఉపాధ్యక్షుడు ఏనుగు రవీందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కొత్త సుధాకర్ రెడ్డి, నిడుమోలు శ్రీనివాస్, మేరుగు సత్యనారాయణ, కర్ర సాంబశివ రెడ్డి, గాందర్ల నరేష్, ఏదునూరి రమేష్, వంగాల సోమ్మిరెడ్డి, వలుపదాసు రవిశంకర్, బొల్లంపల్లి మురళి, మార్త రమేష్, అమ్మ లింగయ్య, బండి మోహన్, నిడుమోలు సాంబయ్య, బండి వేణు, జవహర్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ పరిశోధనలో 'భద్రాచలం బిడ్డ'కు జాతీయ ఖ్యాతి

- **సుప్రీంకోర్టు, హైకోర్టుల ప్రశంసలు అందుకున్న జడ్జి నాగేశ్వరరావు**
- **హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రేణుక యేరా చేతుల మీదుగా ఘన సన్మానం**
- **భద్రాచలం కు గర్వకారణం**



**భద్రాచలం, ఏప్రిల్ 18 డిడి9 వార్త**

భద్రాచలం ప్రాంతానికి చెందిన సీనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి నాగేశ్వరరావుకు జాతీయ స్థాయిలో విశిష్ట గుర్తింపు లభించింది. హైకోర్టు న్యాయమూర్తి, జగిత్యాల జిల్లా పోర్ట్‌ఫోలియో జడ్జి రేణుక యేరా చేతుల మీదుగా ఆయనకు లాంఛనంగా సన్మానం నిర్వహించారు న్యాయ పరిశోధన రంగంలో నాగేశ్వరరావు చేసిన కృషి దేశ వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. ఆయన రూపొందించిన విధానపరమైన విశ్లేషణలను సుప్రీంకోర్టు, అలహాబాద్ హైకోర్టు వంటి ఉన్నత న్యాయస్థానాలు ప్రామాణికంగా ఉదహరించడం విశేషంగా నిలిచింది. ఒక విచారణ స్థాయి న్యాయమూర్తి పరిశోధనకు ఈ స్థాయి గుర్తింపు లభించడం అరుదైన ఘనతగా భావిస్తున్నారు. పోలీసు దర్యాప్తు విధానాలు, న్యాయ ప్రక్రియలో పాటించాల్సిన రక్షణా విధానాలపై నాగేశ్వరరావు చేసిన లోతైన అధ్యయనం న్యాయవ్యవస్థకు మార్గదర్శకంగా నిలుస్తోంది. న్యాయపరమైన పారదర్శకత, న్యాయం అందుబాటులోకి రావడంలో ఈ పరిశోధన కీలక పాత్ర పోషిస్తున్నదని న్యాయవర్గాలు అభిప్రాయ పడుతున్నాయి. హైకోర్టు న్యాయమూర్తి రేణుక యేరా మాట్లాడుతూ, నాగేశ్వరరావు మేధస్సు, కృషి, నిబద్ధత న్యాయవ్యవస్థకు విలువైన సేవలని పేర్కొన్నారు. మంథనిలో ప్రథమ శ్రేణి న్యాయమూర్తిగా ఉన్న సమయంలో ప్రారంభమైన ఆయన పరిశోధన, నేటికీ కొనసాగుతూ న్యాయరంగానికి దిశానిర్దేశం చేస్తోందని తెలిపారు. భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడాలి శ్రీనివాసన్ స్పందిస్తూ, భద్రాచలం ప్రాంతానికి చెందిన న్యాయమూర్తికి ఇలాంటి జాతీయ గుర్తింపు లభించడం గర్వకారణమని అన్నారు. ఈ విజయం యువ న్యాయాధికారులకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. మెట్‌పల్లి, భద్రాచలం న్యాయవాద సంఘాల సభ్యులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి గుర్తింపులు జిల్లా న్యాయవ్యవస్థ ప్రతిష్టను మరింత పెంచుతాయని, భవిష్యత్తులో కూడా నాగేశ్వరరావు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. నాగేశ్వరరావు సాధించిన ఈ ఘనత యువ న్యాయవాదులకు, న్యాయ విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తోంది. అంకితభావంతో చేసిన పరిశోధన, క్రమశిక్షణతో చేసిన సేవలు ఉన్నత స్థాయిలో గుర్తింపును తెచ్చిపెడతాయని ఈ సంఘటన మరోసారి నిరూపించింది.





# జార్ఖండ్ అడవుల్లో ఎన్‌కౌంటర్... మిసిన్ బెస్రా తప్పించుకున్నాడు!

**ఏటూరునాగారం క్రైం | డీడీ9 వార్త | ఏప్రిల్ 18:**



ఛత్తీస్‌గఢ్-జార్ఖండ్ సరిహద్దు అడవుల్లో భీకర ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. జార్ఖండ్ రాష్ట్రంలోని పశ్చిమ సింగ్‌భూమ్ జిల్లాలోని అడవుల్లో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య హోరాహోరీగా కాల్పులు జరిగాయి. విశ్వసనీయ సమాచారం మేరకు, జార్ఖండ్-ఒడిశా ఇన్‌చార్జ్‌గా ఉన్న మావోయిస్టు అగ్రనేత మిసిన్ బెస్రా భారీ దళాలతో అక్కడ మకాం వేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలో గ్రేహౌండ్స్, బీఆర్‌జీ, కోబ్రా దళాలు సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టాయి. పోలీసులు లొంగిపోవాలని హెచ్చరించినప్పటికీ మావోయిస్టులు కాల్పులకు దిగడంతో ఇరువర్గాల మధ్య తీవ్రంగా తుపాకీ కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టు అగ్రనేతలు మృతి చెందినట్లు సమాచారం. వారిలో ఒకరు ఏరియా కమిటీ డీసీఎం అనూష్, మరొకరు కమాండర్‌గా గుర్తించారు. అయితే కీలక నేత మిసిన్ బెస్రా కాల్పుల మధ్య నుంచి తప్పించుకున్నట్లు తెలుస్తోంది. ఇతనిపై సుమారు కోటి రూపాయల రివార్డు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఎదురు కాల్పుల్లో గ్రేహౌండ్స్ బలగాలకు చెందిన ఇద్దరు జవాన్లు గాయపడగా, మావోయిస్టుల పక్షాన కూడా పలువురు గాయపడ్డారు. గాయపడిన జవాన్లను హెలికాప్టర్ ద్వారా ఛత్తీస్‌గఢ్ ఆసుపత్రికి తరలించారు. ఎన్‌కౌంటర్ అనంతరం దక్షిణ సింగ్‌భూమ్ అడవుల్లో మిసిన్ బెస్రా కోసం విస్తృతంగా కాంబింగ్ ఆపరేషన్ కొనసాగుతోంది. అడవులను పూర్తిగా చుట్టుముట్టిన భద్రతా బలగాలు అతని కోసం గాలింపు చర్యలను తీవ్రతరం చేశాయి. ఇటీవల బస్తర్ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్లలో కీలక మావోయిస్టు నాయకులు మృతి చెందడంతో, భద్రతా బలగాలు మరింత దూకుడుగా చర్యలు



# తండా ప్రజలకు స్వచ్ఛమైన నీరు – జయరాం తండాలో ఉచిత మినరల్ వాటర్ ప్రారంభం

**పాలకుర్తి ఏప్రిల్ 18(డిడి 9 వార్త)**

పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండలం రాష్ట్ర జయరాం తండా (S) గ్రామంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారి ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జయరాం తండా (S) గ్రామంలో SRR ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన వాటర్ ప్లాంట్ రూమ్‌ను ఫౌండేషన్ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు ఇటీవల గ్రామ పర్యటన సందర్భంగా తండా ప్రజలు ఉచితంగా స్వచ్ఛమైన తాగునీరు అందించాలని కోరగా ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమం చేపట్టారు IIT ఖరాగపూర్ హైదరాబాద్ చాప్టర్ మరియు కృషి విజ్ఞాన్ కేంద్రా మామూనూర్ సంస్థలు వాటర్ ప్లాంట్ మిషన్‌ను అందించగా, దాని ఏర్పాటు కోసం అవసరమైన గదిని SRR ఫౌండేషన్ నిర్మించింది ఈ వాటర్ ప్లాంట్ ద్వారా తండా ప్రజలకు ఉచితంగా శుద్ధమైన మినరల్ వాటర్ అందుబాటులోకి రానుండటంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమం గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా నిలవనుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు



# తెలంగాణ జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి డా.నలమాస శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో..

- **తెలంగాణ జాగృతి లోకి చాకలి ఐలమ్మ వారసులు శోభా, జ్యోతి చేరిక.**

**మణుగూరు.ఏప్రిల్ 18 (డి డి 9వార్త)**

ఇనుగుర్తి మండలం, ఇనుగుర్తి గ్రామానికి కి చెందిన చాకలి ఐలమ్మ వారసులు సట్ల పద్మా మరియు వారి చెల్లెలు జ్యోతి ఈరోజు జాగృతి కేంద్ర కార్యాలయంలో జాగృతి అధికార ప్రతినిధి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో కల్వకుంట్ల కవిత అక్క చేతులమీదుగా కండువా కప్పి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా శోభా, జ్యోతి వారు మాట్లాడుతూ కవిత అక్క పోరాటం మొన్న వెలుగుమట్ల పేదల ఇండ్లు ప్రభుత్వం కూల్చుతే పోరాడిన విధానం నచ్చి మీము కవిత అక్క కు అండగా ఉండటానికి నిర్ణయం తీసుకోని జాగృతి లోకి జాయిన్ అయ్యామని తెలియజేసారు. నాడు భూస్వాములకు, రజాకారులకు ఎదురొడ్డి పోరాటం చేసిన వీరి అమ్మమ్మ చాకలి ఐలమ్మ ప్రతీక గా కవితక్క ప్రభుత్వం పైన పోరాడుతున్నదని వారు తెలియజేసారు.



# శంషాబాద్‌లో మహిళ అదృశ్యం

- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు



**రాజేంద్రనగర్,ఏప్రిల్ 18 డిడి 9 వార్త**

శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ అదృశ్యమైన ఘటన నమోదైంది.మదనపల్లి కొత్త తండాకు చెందిన కొర్ర శివకుమార్(35)ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పోలీసుల వివరాల ప్రకారం.శివకుమార్ తో శాంతి(32) కి గత మూడు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది.కుటుంబ సమస్యల నేపథ్యంలో ఇద్దరి మధ్య ఇటీవల విభేదాలు చోటుచేసుకున్నాయి .ఈ నెల 10వ తేదీ ఉదయం శివకుమార్ పనిమీద బయటకు వెళ్లి తిరిగి వచ్చేసరికి ఇంటికి తాళం వేసి ఉండగా,శాంతి కనిపించలేదు.

ఆమె కోసం బంధువుల వద్ద, పరిసర ప్రాంతాల్లో వెతికినా ఎక్కడా ఆచూకీ లభించలేదు. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు శంషాబాద్ ఇన్స్పెక్టర్ కె.నరేందర్ రెడ్డి తెలిపారు.

# సన్న, చిన్నకారు రైతులకు సదవకాశం

- హార్టికల్చర్ ప్లాంటేషన్ కు చర్ల మండలానికి 50 ఎకరాలు కేటాయింపు
- ఉపాధి హామీ పథకం ఏపీఓ : సాంబ శివరావు



**చర్ల, ఏప్రిల్ 18 (డిడి 9 వార్త)**

ఉపాధి హామీ పథకంలో ఈ ఆర్థిక సంవత్సరం (202627) గాను వన మహోత్సవం లో భాగంగా హార్టికల్చర్ ప్లాంటేషన్ కొరకు చర్ల మండలానికి 50 ఎకరాలు కేటాయించడం జరిగింది. కావున చర్ల మండలంలో వున్న ఆసక్తిగల సన్న, చిన్నకారు రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఉపాధి హామీ పథకం(ఈజీఎస్) ఏపీవో యు.సాంబ శివరావు తెలిపారు. హార్టికల్చర్ ప్లాంటేషన్ లో గల మొక్కల రకాలు :1. మునగ 2. ఆయిల్ ఫామ్ 3. మామిడి 4. జీడి మామిడి 5. కొబ్బరి 6. నిమ్మ 7. జామ 8. సీతాఫలం 9. డ్రాగన్ ఫ్రూట్ 10. ఆపిల్ బేర్ 11. వెదురు వంటి మొక్కలను ఆసక్తిగల సన్న, చిన్నకారు రైతులకు ఉపాధి హామీ పథకంలో ఇవ్వనున్నారు. కనుక ఈ మేరకు ఆసక్తిగల రైతులందరు దరఖాస్తు చేసుకోవాలని ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.



# చెరువులో స్నానానికి వెళ్లి విద్యార్థి గల్లంతు..

- సీఐ నాగబాబు ఆధ్వర్యంలో గాలింపు చర్యలు..
- కన్నీరు మున్నీరవుతున్న కుటుంబసభ్యులు.

**తమణుగూరు.ఏప్రిల్ 18 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా, మణుగూరు మండలం లో శనివారం నాడు విషాదం చోటు చేసుకుంది. పాఠశాల ముగిసిన తర్వాత స్నేహితులతో స్నానానికి వెళ్లిన ఓ విద్యార్థి చెరువులో గల్లంతయ్యాడు.వివరాల్లోకి వెళ్తే మణుగూరు లోని విజ్ఞాన్ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు శశిధర్(14) పి వి కాలనీ,గిరిధర్(14) అశ్వాపురం మండలం ,హర్షవర్ధన్(14) ఆదర్శనగర్ మణుగూరు. వీరు ముగ్గురు పాఠశాల ముగిసిన అనంతరం పి వి కాలనీ సమీపంలోని రేగుల గండి చెరువులో స్నానానికి వెళ్లారు.ముగ్గురిలో ఒకరైన హర్షవర్ధన్ చెరువులో గల్లంతయ్యాడు. విషయం తెలిసిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న సీఐ నాగబాబు గజ ఈతగాళ్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు.కుమారుడి ఆచూకీ కోసం కన్నీరు మున్నీరవుతున్న కుటుంబసభ్యులను ఓదార్చడం ఎవరివల్లా కావడం లేదు.





# ఇళ్ల జాబితా లెక్కింపుకు పక్కాగా ఉండాలి

- నిబద్ధతతో పని చేస్తూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించాలి
- విధుల్లో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు
- జనగణన–2027 ఫేజ్–I శిక్షణ ప్రారంభంలో
- తహసీల్దార్ రవీందర్ దత్

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 18 డిడి 9 వార్త**

కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న జనగణన-2027 కార్యక్రమం నేపథ్యంలో శంషాబాద్ మండలంలో ఫేజ్ -I శిక్షణ కార్యక్రమం శనివారం ప్రారంభమైంది.క్షేత్ర స్థాయి సిబ్బందిగా నియమితులైన ఉపాధ్యాయులకు ఈ శిక్షణ నిర్వహించారు.మండల తహసీల్దార్ కె.రవీందర్ దత్, డిప్యూటీ తహసీల్దార్ వాణి రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జనగణన ప్రాముఖ్యతపై అధికారులు వివరించారు.ఇళ్ల జాబితా లెక్కింపుకు సంబంధించిన ఫేజ్ -I శిక్షణను రెండు విడతలుగా మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా తహసీల్దార్ రవీందర్ దత్ మాట్లాడుతూ.జనగణన గణాంకాలు పాలసీ రూపకల్పన, ప్రభుత్వ పథకాల అమలు,భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలకు కీలకమని పేర్కొన్నారు.నిబద్ధతతో పని చేస్తూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించాలి, విధుల్లో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు.

డిప్యూటీ తహసీల్దార్ వాణి రెడ్డి మాట్లాడుతూ.. ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో జీపీఓలు, పంచాయతీ కార్యదర్శుల సహకారం తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల గణాంక అధికారిణి శ్రీవాణి,మాస్టర్ ట్రైనర్లు కిష్టా రెడ్డి,భాస్కర్,ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సర్వే నెంబర్ 38, 39, 49 పరిధిలో చెరువులు, నాళాలు ఆక్రమణల పై విచారణ జరిపించాలి

- ఇరిగేషన్, రెవెన్యూ డిపార్ట్మెంట్ లు బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి..
- ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ డిమాండ్.



**మణుగూరు.ఏప్రిల్ 18 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు. ఈ సందర్భంగా ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు అలెం కోటి మాట్లాడుతూ

గుట్ట మల్లారం ఏరియాలో గతంలో రోడ్లు వర్షాలకు కొట్టుకుపోయిన సందర్భాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి ఆస్తి నష్టం జరిగిందని గుర్తు చేశారు.చెరువులను, నాళాలను కబ్జా చేస్తుంటే సింగరేణి అధికారులు మరియు, ఇరిగేషన్, రెవెన్యూ తదితర ఉన్నత స్థాయి అధికారులు అక్రమాలకు సపోర్ట్ చేస్తున్నారా ?అని ఈ సందర్భంగా ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఉపాధ్యక్షులు అలెంకోటి ప్రశ్నించారు. హెవీ వాటర్ ప్లాంట్ ఎంప్లాయ్ బానోతు కోటేశ్వరరావుకి చట్టాలు చుట్టాలా, అధికారులు ఏం చేస్తున్నారు.ప్రభుత్వ ఉద్యోగస్తునికి అసైన్మెంట్ పట్టాలు ఎలాచేశారు.? ఈ ప్రభుత్వ అధికారులు అని ప్రశ్నించారు. నాలా కన్వర్షన్ పర్మిషన్ ఉంటే పట్టాదారే వ్యవసాయపు భూమిలో వాణిజ్య సముదాయాలను నిర్మించుకోవచ్చు చట్టపరంగా కానీ.. చట్ట వ్యతిరేకంగా గిరిజనేతరులు నిర్మాణాలు చేపట్టారు . చట్ట విరుద్ధంగా 1/70 చట్టాన్ని ఉల్లంఘిస్తూ వ్యాపార సముదాయాలను గిరిజనేతర ఇతరులు ఎలా కొనుగోలు చేస్తారు?వారికి ఇంటిపన్నులు, కరెంటు మీటర్లు ఎలా వస్తాయి ఏజెన్సీ ప్రాంతం ఐదో షెడ్యూల్ భూభాగంలో అని ఆయన ప్రశ్నించారు. వచ్చే ఆదివారం కల్లా అక్రమ నిర్మాణాలపై, పైన పేర్కొన్న విషయాలపై క్రిమినల్ కేసు నమోదు చేసి శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం. మా యొక్క ఆదివాసి చట్టాలను ఉల్లంఘిస్తున్న బానోతు కోటేశ్వరరావు పై ఇరిగేషన్ రెవెన్యూ డిపార్ట్మెంట్లు చర్యలు తీసుకోకుంటే భారీ మీటింగు ర్యాలీ ఉంటుందని లంబాడీలను తొలగించే దాకా తుడుం దెబ్బ విశ్రమించబోదు.వారి యొక్క చట్టవ్యతిరేక చర్యలను తీవ్రంగా ఖండించి ప్రత్యక్షంగా మేమే ప్రజల ద్వారా తగిన గుణపాఠం చెప్తామని ఈ సందర్భంగా తుడుందెబ్బ హెచ్చరిస్తుంది అని ఆయన అన్నారు.

# జాతీయ స్థాయిలో మెరిసిన రామగిరి కృష్ణవేణి టాలెంట్ స్కూల్

- శిక్ష్యా అవార్డ్స్‌లో ద్వితీయ స్థానం
- కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఘన విజయం




**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 18 (డిడి9 వార్త):**

రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ జాతీయ స్థాయిలో మరోసారి సత్తా చాటింది. హైదరాబాద్‌లోని నోవాటెల్ హోటల్‌లో శుక్రవారం నిర్వహించిన 'శిక్ష్యా అవార్డ్స్' కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 3500 పాఠశాలల నుంచి ఎంపికైన 300 పాఠశాలల్లో ఈ పాఠశాల ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది.

తమిళనాడు, తెలంగాణ, కేరళ రాష్ట్రాలకు చెందిన పాఠశాలలు మొదటి మూడు స్థానాల కోసం పోటీపడగా, తెలంగాణ నుంచి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ రెండో స్థానంలో నిలవడం విశేషం.

ఈ కార్యక్రమంలో లీడ్ సంస్థ సీఈఓ మరియు ఫౌండర్ సుమిత్ మెహతా, అకాడమిక్ హెడ్ లోలక్ బేబీ, సౌత్ ఇండియా మార్కెటింగ్ హెడ్ శ్రీకాంత్ చేతుల మీదుగా పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ అవార్డులను అందుకున్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ అవార్డు సాధనలో కృషి చేసిన ఉపాధ్యాయులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. పాఠశాల విజయం రామగిరి మండలానికి గౌరవాన్ని తీసుకువచ్చిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# మేడారంలో గాయపడిన బాలుడికి సీతక్క తోడ్పాటు

- పూజారి కుటుంబానికి చేయూత
- దేవాదాయ శాఖలో ఉద్యోగం
- కలెక్టర్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేత

ఏటూర్ నాగారం క్రైమ్,ఏప్రిల్ 18,(డిడి9 వార్త)

ములుగు జిల్లా మేడారం ప్రాంతంలో పూజారి కుటుంబానికి జరిగిన విషాద ఘటనపై మంత్రి సీతక్క స్పందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఇటీవల గద్దెల వద్ద ఆడుకుంటున్న సమయంలో పూజారి రమేష్ కుమారుడు ప్రమాదవశాత్తూ రాయి కాలువలో



పడిపోవడంతో తీవ్రంగా గాయపడి నడవలేని స్థితికి చేరాడు. ఈ ఘటనతో కుటుంబం తీవ్ర దుఃఖంలో మునిగిపోయింది.

ఈ విషయం తెలిసిన వెంటనే సీతక్క హన్మకొండలోని ఆస్పత్రికి వెళ్లి బాలుడిని పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి, బాలుడికి మెరుగైన వైద్యం అందించేందుకు ఎంత ఖర్చైనా తానే భరిస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, ఆ కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందించాలని కోరారు.

సీతక్క ఇచ్చిన మాటను నిల బెట్టుకుంటూ ప్రభుత్వం పూజారి కుటుంబానికి అండగా నిలిచింది. దేవాదాయ శాఖలో పూజారి భార్యకు ఉద్యోగం కల్పిస్తూ నియామక పత్రాన్ని మంజూరు చేసింది. శనివారం ములుగు కలె క్టర్ కార్యాలయంలో జరిగిన కార్య క్రమంలో కలెక్టర్ దివాకర్ టి.ఎస్. చేతుల మీదుగా, మంత్రి సీతక్క సమక్షంలో నియామక పత్రం అందజేశారు. ఆ నియామకంలో మేడారం గద్దెల వద్దనే విధులు నిర్వహించాలని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా పూజారి రమేష్ దంపతులు, సమ్మక్కసారలమ్మ పూజారులు, స్థానిక ఆదివాసీలు, ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గారావు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, ఇతర నాయకులు ఈ చర్యను అభినం దించారు.

ఈ ఘటనలో సీతక్క చూపిన మానవత్వం, ప్రభుత్వ స్పందనపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని స్థాని కులు పేర్కొన్నారు.

# పస్రాలో పోలీసుల విస్తృత వాహన తనిఖీలు

- హెల్మెట్ లేకుంటే ప్రాణానికి ముప్పు... సీటు బెల్ట్ లేకుంటే కుటుంబానికి నష్టం
- ఎస్సై తాజుద్దీన్

గోవిందరావుపేట,ఏప్రిల్ 18(డి డి 9వార్త)

పస్రా పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించి రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకే ఆదేశాలు, డీఎస్పీ కిషోర్ సూచనల మేరకు పస్రా సీఐ దయాకర్ పర్యవేక్షణలో ఎస్సై తా జుద్దీన్ ఆధ్వర్యంలో ప్రధాన కూడలి వద్ద తనిఖీలు చేపట్టారు.

తనిఖీలలో వాహనదారుల ని



ర్లక్ష్యం స్పష్టంగా బయటపడింది. ముఖ్యంగా కార్ డ్రైవర్లు సీటు బెల్ట్ లేకుండా డ్రైవింగ్ చేయడం, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా రాష్ డ్రైవింగ్ చేయడం, ట్రిబుల్ రైడింగ్ చేయడం వంటి ఘటనలు గుర్తించారు. కొన్ని సందర్భాల్లో ఎల క్ట్రిక్ స్కూటీలపై ప్రయాణించే వారు కూడా హెల్మెట్ లేకుండా నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. "మేము దగ్గర్లోనే వెళ్తు న్నాం", "ఇక్కడే స్థానికం" అంటూ హెల్మెట్ ధరించకుండా తప్పిం చుకునే ప్రయత్నాలు చేస్తున్నారని పోలీసులు పేర్కొన్నారు. అయితే ప్రమాదం ఎప్పుడు, ఎక్కడ జరు గుతుందో చెప్పలేమని, అలాంటి సమయంలో తలకు గాయాలు తగిలి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని హెచ్చరిం చారు. పోలీసుల కీలక సూచనలు: ద్విచక్ర వాహనదారులు తప్పనిస రిగా హెల్మెట్ ధరించాలి కారులో ప్రయాణించే వారు సీటు బెల్ట్ తప్పని సరిగా పెట్టుకోవాలి ట్రిబుల్ రైడింగ్ పూర్తిగా నిషేధం రాష్ డ్రైవింగ్ ప్రాణాలకు ప్రమాదకరం ట్రాఫిక్ ని బంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. జరిమా నాలతో పాటు అవసరమైతే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసే అవకాశముందని తెలిపారు. అవగాహనతోనే ప్రమా దాలకు అడ్డుకట్ట రోడ్డు ప్రమాదాలు ఒక్క క్షణంలో జీవితాలను మార్చేస్తా యని, చిన్న నిర్లక్ష్యం పెద్ద విషాదానికి దారి తీస్తుందని పోలీసులు పేర్కొ న్నారు. కాబట్టి ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా తన ప్రాణం మాత్రమే కాకుండా ఇతరుల ప్రాణా లను కూడా రక్షించాల్సిన అవసరం ఉందని సూచించారు.

## మండలగూడెంలో ఐకేపీ సెంటర్ ప్రారంభం

జనగామ, ఏప్రిల్ 18(డిడి 9 వార్త ) బ్యూరో

జనగామ జిల్లా మండలగూడెం గ్రామంలో ఐకేపీ (IKP) సెంటర్‌ను శనివారం ఘనంగా ప్రారంభిం చారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి సెంటర్‌ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ గ్రామీణ మహిళా సంఘాల అభి వృద్ధి, ఆర్థిక స్వావలంబన సాధనలో ఐకేపీ సెంటర్ కీలక వేదికగా నిలు స్తుందని పేర్కొన్నారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలను వి స్తరించడం, స్వయం సహాయక సంఘాల బలోపేతం, పొదుపు అలవాట్ల పెంపు, చిన్న స్థాయి వ్యాపా రాలకు ప్రోత్సాహం అందించడం వంటి అంశాల్లో ఈ కేంద్రం కీలక పాత్ర పోషిస్తుం దని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళల ఆర్థిక స్థితి మెరుగుపడటానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడ తాయని అన్నారు. గ్రామ సర్పంచ్ ద్యాగల క్రాంతి కుమార్ మాట్లాడు తూ గ్రామ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని, ఐకేపీ సెంటర్ ద్వారా మహిళలకు కొత్త అవకాశాలు అందుబాటులో కి వస్తాయని తెలిపారు. ఈ కార్య క్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవి కోళ్ల గౌడ్ మాజీ ఎంపీపీ నరేందర్ మహేందర్ రెడ్డి ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, వివో సంఘాల ప్రతినిధులు, హమాలీ కా ర్మికులు, రైతులు, యువకులు, గ్రా మస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కా ర్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## కుసుంబాయి తండా పంచాయతీ భవనం అనుమతికి వినతి

జనగామ,ఏప్రిల్ 18,(డిడి9 వార్త)

కుసుంబాయి తండా గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి మంజూరైన అనుమతి ఉత్తర్వులను పునఃజారీ చేయాలని సర్పంచ్ కొర్ర స్వరూప రాజేందర్ నాయక్ జిల్లా కలెక్టర్‌ను కోరారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, 2022లో గ్రామపంచాయ తీ భవనం నిర్మాణానికి అనుమతి లభించినప్పటికీ, అప్పటి పాలకవ ర్గం పనులు ప్రారంభించ కపోవడంతో ఆ సాంక్షన్ ల్యాప్స్ అయిందని తెలిపారు. ప్రస్తుతం పంచాయతీకి స్వంత భవనం లేకపోవడం వల్ల పరిపాలన నిర్వహణలో అనేక ఇబ్బందులు ఎదు రవుతున్నాయని పేర్కొ న్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజ లకు సేవలందించడం, సమావేశాల నిర్వహణ వంటి కీలక కార్యక్ర మాలు సక్రమంగా నిర్వహించలే కపోతున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల ప్ర యోజనాలను దృష్టిలో ఉంచుకుని, పంచాయతీ భవనం నిర్మాణానికి అవసరమైన అనుమతులను తక్ష ణమే పునఃజారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు విన తిపత్రం సమర్పించినట్లు సర్పంచ్ తెలిపారు


గ్రామ పంచాయతీ కార్యాలయము, కుసుంబాయి తండా



## సంత ఏర్పాటుకు సహకారం అందించాలని జనరల్ మేనేజర్ కు వినతిపత్రం అందజేసిన ప్రజాప్రతినిధులు

మణుగూరు.ఏప్రిల్ 18 (డి డి 9వార్త)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ గారి కార్యా లయంలో జనరల్ మేనేజర్ శ్రీ దుర్గం రామచందర్ గారిని శనివారం నాడు మర్యాద పూర్వకంగా కలిసి, సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేయబోవు సంత (అంగడి) కి సింగరేణి సంస్థ నుండి ఓబి మట్టి మరియు విద్యుత్ దీపాల సహకారం అం దించాలని వినతి పత్రాన్ని అం దజేయడమైనది.ఈ కార్యక్రమం లో సమితిసింగారం గ్రామపం చాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్,INTUC మణుగూరు బ్రాంచ్ ఉపాధ్యక్షు లు వత్సవాయి కృష్ణంరాజు, జీవ రత్నం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు AM చారి, గుండ్ల వెంకటేశ్వర్లు, ఎస్ గణేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నెల్లుట్లలో సర్వే నం. 670 కుంటకు బౌండరీ ఏర్పాటుకు సిద్ధం

నెల్లుట్ల, ఏప్రిల్ 18(డిడి 9వార్త ) బ్యూరో

గ్రామంలోని సర్వే నెంబర్ 670కు చెందిన బందం కుంటకు బౌండరీ ఏర్పాటు దిశగా అధికారులు చర్యలు ప్రారంభించారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం తొలి సమావేశంలో ఈ అంశంపై ఏకగ్రీవంగా తీర్మానం చేసి తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించిన విషయం తెలిసిందే.

ఈ నేపథ్యంలో శనివారం స్థానిక సర్పంచ్ నర్సింగ రామకృష్ణ ఆధ్వర్యంలో జీపీఓ ఎం.డి. జబ్బర్, మండల సర్వేయర్ నరేష్ నాయక్ సా రథ్యంలో సర్వేయర్ల బృందం సంబంధిత సర్వే నెంబర్‌తో పాటు పరిసర పట్టా భూముల సర్వే నెంబర్లను పరిశీలించి కుంట హద్దులను గుర్తిం చింది.

అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, సర్వే నెంబర్ 670 చుట్టూ హద్దు రాళ్లను నిర్ధారించి ఈ నెల 21న (మంగళవారం) కుంటకు బౌండరీ ఏర్పాటు చేయనున్నారు. దీని ద్వారా ప్రభుత్వ భూమి రక్షణతో పాటు ఆక్రమణలను నివారిం చడంలో సహాయపడుతుంద ని పేర్కొన్నారు.

సర్వే ప్రక్రియకు సహకరిం చిన చుట్టుపక్కల రైతులకు సర్పంచ్, పాలకవర్గ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉపస ర్పంచ్ దామెర కావ్య ప్రభా కర్, కొయ్యడ అనిల్ గౌడ్, గొరిగె సందీప్, బొజ్జం సునీత ప్రభాకర్, నల్ల అజయ్, నల్ల విల్సన్, బత్తిని వేణు గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు బత్తిని అశోక్ గౌడ్, చిట్ల నరేందర్ రెడ్డి, చిట్ల సతీష్ రెడ్డి, నల్ల మైసయ్య, కాటం రాజశేఖర్, కొత్తకొండ గంగాధర్, శివారాత్రి వెంకటేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.